కాజీపేట పోలీసుల అదుపులో నిందితుడు ?

కాజీపేట, మార్చి 20 : పట్టణంలో కొంత కాలంగా చిరు వ్యాపారుల దృష్టిని మళ్లించి నగదుతో ఉడాయించిన నిందితుడు ఎట్టకేలకు కాజీపేట పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.. కాజీపేట మెయిన్ రోడ్డులోని సెయింట్ జోసఫ్ చర్చి ఎదురుగా ఉన్న పండ్ల దుకాణానికి ఐదు రోజుల కింతం బైక్‌పై వచ్చిన ఓ వ్యక్తి వ్యాపారితో పండ్లను ప్యాక్ చేయించుకుంటూ అదును చూసి గల్లాపెట్టెలోంచి నగదును చోరీ చేశాడు. వ్యాపారి గల్లాపెట్టెలో నగదు కనిపించక పోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పండ్ల దుకాణంలో ఏర్పాటు చేసుకున్న సీసీ ఫుటేజీ దృశ్యాలు సామాజిక మాధ్యమంలో ప్రదర్శించాడు. దీంతో కాజీపేట క్రైం పోలీసులు రంగంలోకి దిగి ఆ నిందితుడిని ద్విచక్ర వాహనం నంబర్ ఆధారంగా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది.

బీఎల్‌వీ అడ్మిషన్లకు 23లోగా దరఖాస్తు చేసుకోవాలి

పరకాల/చెన్నారావుపేట, మార్చి 20 : సాంఘిక, గిరిజన సంక్షేమ గురుకులాల్లో 6, 7, 8, 9వ తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీకి బీఎల్‌వీ టెస్ట్‌ను నిర్వహించనున్నట్లు, ఆ తరగతుల్లో అడ్మిషన్లకు ఈ నెల 23 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (ఆత్మకూరు) ప్రిన్సిపాల్ కృష్ణకుమారి, టీఎస్‌డబ్ల్యూఆర్ దుగ్గొండి ప్రిన్సిపాల్ రజిని వేర్వేరు ప్రకటనలో బుధవారం తెలిపారు. పూర్తి వివరాలకు టీఎస్‌డబ్ల్యూ ఆర్‌ఈఐఎస్ ఇన్‌లో చూడొచ్చని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులు, కవయిత్రులు

నేడు ఆకాశవాణి కేంద్రంలో కవి సమ్మేళనం

పోచమ్మమైదాన్, మార్చి 20: ప్రపంచ కవితా దినోత్సవం సందర్భంగా వరంగల్ ఆకాశవాణి కేంద్రంలో గురువారం ఉదయం 7.15 గంటలకు 'కవితా ఓ కవితా' శీర్షికతో కవి సమ్మేళనాన్ని ప్రసారం చేయనున్నట్లు ఆకాశవాణి వరంగల్ కార్యక్రమ అధికారి ఇల్లెందుల రవికుమార్ తెలిపారు. ఆకాశవాణి కేంద్రం ప్రాంగణంలో నిర్వహించనున్న ఈ కవి సమ్మేళనంలో వల్లంపట్ల నాగేశ్వర్‌రావు, డాక్టర్ జరీనాబేగం, చేపూరి శ్రీరామారావు, డాక్టర్ మంతెన శంకర్, పొట్లపల్లి శ్రీనివాసరావు, రామేశ్వర్ రాజు, బిల్లా మహేందర్, వనపర్తి పద్మావతి, హాజీ నూరానీ రచనలను ముందుగా రికార్డు చేశామని పేర్కొన్నారు. సమ్మేళనంలో ప్రసారం కానున్న గేయాలు, పద్యాలు, వచన, మినీ కవితలు, మణిపూసలకు ప్రాధాన్యం కల్పించినట్లు వివరించారు.

కార్మికుడి కుటుంబాన్ని ఆదుకుంటాం

వరంగల్, మార్చి 20 : గట్టమ్మ ఆలయం వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పారిశుధ్య కార్మికుడు బొట్ల దేవానంద్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని సీఎంహెచ్‌వో రాజేశ్ అన్నారు. బుధవారం ఎంజీఎం దవాఖాన మార్చురీ వద్ద దేవానంద్ మృతదేహాన్ని పరిశీలించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. దహన సంస్కారాల కోసం బల్దియా నుంచి రూ.10 వేలు, సొంతంగా ఆయన మరో రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్రీను, శ్యామ్‌రాజ్, సంపత్‌రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు. అలాగే దేవానంద్ మృతదేహం వద్ద కార్మిక సంఘాల నేతలు నివాళులర్పించారు. బోట్ల భిక్షపతి, టీ ఉప్పలయ్య, బీ రమేశ్, ధర్మరాజ్, రాజారపు భాస్కర్, రఘు, మహేశ్, పుల్లా రమేశ్, జన్ను ప్రకాశ్, పాశం రవి, సుధాకర్, కుమార్, శంకర్, కుమారస్వామి తదితరులు ఉన్నారు.

PUBLIC NOTICE

Under the intructions of my client M/s. Shriram Finance Limited Wardhannapet Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Ullengala Veeresham S/o Komraiah Resident of H.No. 6-155, Ramnagar Vill, Inavolu Mandal, Warangal Dist. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 05 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

House with open place bearing H.No. 6-155/2 to an extent of 380.00 Sq.yds or 317.71 Sq.mts situated at Ramnagar Village, Nandanam Revenue Village, Inavole Mandal of Hanamkonda District within the limts of Grampanchayath Ramnagar village and SRO JSRO Warangal Fort is bounded by East: Road thereafter open place of Ullengala Sampath, West: House of Vadlakonda Komuraiah, North: GP Road, South: H.No. 6-155 (Part) allotted to third party i.e., (U.Ashok).

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

పోలింగ్ కేంద్రాల పరిశీలన

పరకాల, మార్చి 20 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు సీఐ రవిరాజు, తహసీల్దార్ భాస్కర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని నాగారం, లక్ష్మీపురం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో వసతులను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి సూచన మేరకు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులకు కలుగకుండా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లావాదేవీలపై నిఘా పెట్టాలి

- హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్
- ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు
- పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్‌ఝా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్, చిత్రంలో సీపీ, అధికారులు

హనుమకొండ, మార్చి 20: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అనుమానాస్పద లావాదేవీలపై నిఘా పెట్టాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. హనుమకొండ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రెవెన్యూ, పోలీస్, ఎక్సైజ్, తదితర శాఖల అధికారులతో డిస్ట్రిక్ట్ ఇంటెలిజెన్స్ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో నాలుగు నెలలుగా స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాల వివరాలు, బ్యాంకుల ద్వారా జరిగిన నగదు లావాదేవీలు, ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చేసిన వస్తువుల వివరాలను సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. దీని ప్రకారమే సమావేశ వివరాలను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి తెలియజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సీపీ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణను అధికారులు, సిబ్బంది సమన్వయంతో పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు రాధి కాగుప్తా, ఏ వెంకట్‌రెడ్డి, డీఆర్‌వో వైవీ గణేశ్, ట్రైనీ ఐపీఎస్ శుభం నాగారలే, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేశ్, నారాయణ, డీఆర్డీవో నాగ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకర్లు అప్రమత్తంగా ఉండాలి

నిబంధనల మేరకు నగదు లావాదేవీల నిర్వహణ ఉండాలని బ్యాంకర్లకు కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో వివిధ బ్యాంకుల ప్రతినిధుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రూ. 50వేలకు మించి నగదు తీసుకునే ఖాతాదారులకు సూచనలు చేయాలన్నారు. బ్యాంకర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. డీఆర్వో వైవీ గణేశ్, ఎస్బీఐ, యూబీఐ, ఏపీజీవీబీ, ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్, ట్రైనీ కలెక్టర్‌కు సన్మానం

జిల్లా టీఎన్జీవోలు బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లాను సన్మానించారు. ఈ సందర్భంగా టీఎన్జీవో యూనియన్ డైరీ ఆవిష్కరించారు. స్టాండింగ్ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, తీర్మానాలను ఆకుల రాజేందర్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జిల్లా కోశాధికారి రాజేశ్, కేంద్ర సంఘం నేతలు శ్యామ్ సుందర్, లక్ష్మీప్రసాద్, జిల్లా నేతలు సలీం, రామ్ ప్రసాద్, రాజేశ్ ఖన్నా, భరత్, శ్యామ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

ఓటుహక్కును వినియోగించుకోవాలి

కరీమాబాద్, మార్చి 20: అర్హులంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. ఉర్సు బైపాస్ రోడ్డులోని ఓ కళాశాలలో ఎన్నికలపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు విధిగా పాటించాలన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికావొద్దన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా కీలకమన్నారు. ఎన్నికలు సజావుగా సాగడానికి సహకరించాలని కోరారు.

మీడియా సెంటర్ ప్రారంభం

ఖిలావరంగల్, మార్చి 20 : కలెక్టరేట్‌లోని డీపీఆర్‌వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ)ను వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రావీణ్య బుధవారం ప్రారంభించారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. డీపీఆర్వో అయూబ్ అలీ, అదనపు పీఆర్వో ప్రేమలత, ఎంసీఎంసీ సభ్యులు శ్రీధర్, మెండు రవీందర్ పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ భూమి కబ్జా

ఖిలావరంగల్, మార్చి 20: గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్‌లోని దేవాదాయ శాఖకు సంబంధించిన భూమిని మాజీ సర్పంచ్ కబ్జా చేసి విక్రయించిట్లు స్థానికులు ఒక ప్రకటనలో ఆరోపించారు. సర్వే నంబర్ 3లో 460 గజాల స్థలాన్ని ఆలయ నిర్మాణం కోసం గ్రామానికి చెందిన కొంతమంది కేటాయించినట్లు తెలిపారు. ఆ భూమిలో ఉన్న హనుమంతుడి విగ్రహాన్ని సైతం తొలగించి సదరు వ్యక్తి తన భార్య పేరున రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని, సుమారు 180 గజాల స్థలం విక్రయించారని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రాముల సునీతను వివరణ కోరగా.. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు సర్వే చేపట్టామని, రిపోర్టు వచ్చిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని చెప్పారు.

ఎర్రబెల్లి పరామర్శ

రాయపర్తి, మార్చి 20: బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి హనుమకొండలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్, జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డితో కలిసి బుధవారం దవాఖానకు చేరుకుని మధు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడారు.

నాలుగు దవాఖానలకు నోటీసులు

వరంగల్‌చౌరస్తా, మార్చి 20: నేషనల్ మెడికల్ కమిషన్, తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ నిబంధనలు అతిక్రమించినందున వరంగల్ నగరంలోని రుషాలి, ప్రతిమ రిలీఫ్, కూరపాటి హాస్పిటళ్లు, ముత్య కిడ్నీ సెంటర్‌కు తెలంగాణ రాష్ట్ర వైద్య మండలి షోకాజు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 17న నర్సంపేటరోడ్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆర్ఎంపీ, పీఎంపీల అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగరంలోని ప్రముఖ దవాఖానలు చందాల రూపంలో నగదు అందజేయడంతో పాటు నిబంధనలు అతిక్రమించి బ్యానర్లు, పోస్టర్లు ఏర్పాటు చేసి నకిలీ వైద్యులను ప్రోత్సహించారని ఆరోపిస్తూ నోటీసులు అందజేసింది. పది రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

కేయూ ఎస్సీ, ఎస్టీ సెల్ సంచాలకులుగా రాజమణి

హనుమకొండ చౌరస్తా, మార్చి 20 : కేయూ ఎస్సీ, ఎస్టీ సెల్ సంచాలకులుగా కెమిస్ట్రీ విభాగ సహాయ ఆచార్యులు టీ రాజమణిని నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య పీ మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత సంచాలకుడు కే సదాశివ నుంచి రాజమణి బాధ్యతలు తీసుకోనున్నారు. రాజమణి 2013లో కెమిస్ట్రీ విభాగంలో సహాయ ఆచార్యులుగా, యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ కెమిస్ట్రీ విభాగ ఇన్‌చార్జిగా పని చేశారు. 12కు పైగా జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పత్రాలు సమర్పించారు. 2 పుస్తకాలకు సంపాదకీయం వహించారు. తెలంగాణ మహిళా సభ వ్యవస్థాపక వైస్ ప్రెసిడెంట్, ఇండియన్ గైనకాలజీ సొసైటీ జీవితకాల మెంబర్, ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ జీవితకాల మెంబర్‌గా కూడా ఉన్నారు. డాక్టర్ సెల్ సంచాలకులతో పాటు ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోచింగ్ సెంటర్ సమన్వయ అధికారిగా కూడా వ్యవహరిస్తారని ఆచార్య మల్లారెడ్డి ఉత్తర్వులో పేర్కొన్నారు. సందర్భంగా పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు రాజమణిని అభినందించారు.

మత్స్య సొసైటీ అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



ఎమ్మెల్యే గండ్ర సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మత్స్య సొసైటీ అధ్యక్షుడు రాజమౌళి

శాయంపేట, మార్చి 20 : మండలంలోని పెద్ద కోడెపాక మత్స్య సొసైటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మత్స్య సొసైటీ చైర్మన్ గండి రాజమౌళి కాంగ్రెస్ పార్టీలో చేరగా, ఎమ్మెల్యే గండ్ర కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే సొసైటీ ప్రధాన కార్యదర్శి మోరే నరేశ్, డైరెక్టర్ కుక్కల ఆనంద్ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు రాజు, డైరెక్టర్లు తిరుపతి, సురేశ్, కుక్కల తిరుపతి, శంకర్, ప్రభాకర్ ఉన్నారు.

వృద్ధురాలి మృతదేహం లభ్యం

కాజీపేట, మార్చి 20 : రైల్వే జంక్షన్ పరిధిలో గుర్తు తెలియని వృద్ధురాలు మృతదేహం బుధవారం లభ్యమైనట్లు జీ ఆర్పీ పోలీసులు తెలిపారు. జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రైల్వే జంక్షన్ పరిధిలోని ఈ క్యాబిన్-దర్గా రైల్వే గేట్‌ల మధ్య కిలో మీటర్ నంబర్ 369/6-8 వద్ద వృద్ధురాలు మృతదేహం ఉన్నట్లు తెలిపారు. మృతురాలు 55-60 ఏండ్ల మధ్య వయస్సు కలిగి, చామనఛాయ రంగు, బక్క పలుచగా ఉన్నట్లు చెప్పారు. ఆమె భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తుందని, మతి స్థిమితం లేని వృద్ధురాలిగా ఉందన్నారు. మృతదేహాన్ని ఎంజీఎం దవాఖాన మార్చురీలో భద్రపరిచామన్నారు. బంధువులు కాజీపేట జీఆర్పీ స్టేషన్, 9866167291, 9440604320 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

క్రీడలతో మానసికోల్లాసం

హసన్‌పర్తి, మార్చి 20: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ జగన్మోహన్‌రావు సూచించారు. అనంతసాగర్‌లోని ఎస్ఆర్ యూనివర్సిటీలో 22వ క్రీడా దినోత్సవాన్ని వీసీ దీపక్‌గార్గ్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో డీన్, ఏవీవీ సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

ఖిలావరంగల్, మార్చి 20: రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన వరంగల్ రైల్వేస్టేషన్ యార్డులో జరిగింది. సుమారు 55 ఏళ్ల వయస్సు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి జంబ్లింగ్ రైల్వే ట్రాక్‌పై గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు వరంగల్ జీఆర్పీ సీఐ నరేశ్ తెలిపారు. మృతుడు గ్రీన్ కలర్ షర్ట్, బ్రౌన్ కలర్ ప్యాంట్ ధరించి ఉన్నాడని, ఆచూకీ తెలిసిన వారు వరంగల్ జీఆర్పీ పీఎస్ లేదా ఎంజీఎం దవాఖాన మార్చురీలో సంప్రదించాలని సీఐ కోరారు.

ఒకరికి గాయాలు

కమలాపూర్ : మండలంలోని భీంపల్లి గ్రామశివారులోని 16వ రైల్వేగేట్ సమీపంలో గుర్తు తెలియని (20) యువకుడు రైలు నుంచి పడి తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు బుధవారం తెలిపారు. ఉప్పల్-జమ్మికుంట రైల్వే స్టేషన్ల మధ్య గుర్తుతెలియని రైలు నుంచి రైలు పట్టాల మధ్య పడి ఉండడంతో గమనించిన రైల్వే ఉద్యోగి 108కు సమాచారం ఇచ్చాడు. దీంతో ఘటనా స్థలానికి వెళ్లిన 108 సిబ్బంది తీవ్రంగా గాయపడిన యువకుడిని చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించినట్లు వెల్లడించారు.

రైతులకు అవగాహన

నడికూడ, మార్చి 20 : మండల కేంద్రంలోని రైతులకు పంటలపై పిచికారీ చేసే విధానంపై ఎస్సార్ యూనివర్సిటీ అగ్రికల్చర్ విద్యార్థులు బుధవారం అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు పంటలకు పురుగు మందుల పిచికారీ చేసే సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

'ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి'

కాశీబుగ్గ, మార్చి 20: ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని సంరక్ష సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అజిత్ మహ్మద్ అన్నారు. కాశీబుగ్గ ఓసిటీ రోడ్డులో బుధవారం ఉచిత డయాబెటిక్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల వల్ల మధుమేహం బారిన పడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నదన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పర్వీన్ మినాజ్‌బేగం, కల్యాడపు సురేశ్, పోలా మహేశ్, దవాఖాన సిబ్బంది పాల్గొన్నారు.

ఉచితంగా షుగర్ పరీక్షలు చేస్తున్న వైద్యులు

నిబంధనల ప్రకారమే భవన నిర్మాణాలకు అనుమతి

గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, మార్చి 20 : టీఎస్ బీపాస్ నిబంధనల మేరకే భవన నిర్మాణాల అనుమతులు మంజూరు చేస్తామని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. బుధవారం ఆమె హనుమకొండలోని పలు ప్రాంతాల్లో నిర్మాణాల అనుమతుల మంజూరు కోసం ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాలసముద్రం, శాంతినగర్ ప్రాంతాల్లో పర్యటించారు. తాగునీటి సరఫరా, పన్నుల వసూళ్ల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలసముద్రంలో ఇంపీరియల్ కాంప్లెక్స్ నిర్మాణ దరఖాస్తులను పరిశీలించారు. టీఎస్ బీపాస్‌లో సమర్పించిన డాక్యుమెంట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమంలో సీఎంహెచ్‌వో రాజేశ్, సిటీ ప్లానర్ వెంకన్న, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఈఈ రాజయ్య, డీఈ సంతోష్‌బాబు, ఆర్వో సుదర్శన్, టీపీవోలు సుష్మ, బషీర్, ఏఈలు విజయలక్ష్మి, మేనక, అనిల్, శ్రీను పాల్గొన్నారు.

డాక్యుమెంట్లను పరిశీలిస్తున్న కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వద్దు

వరంగల్ : ఆస్తి, నల్లా పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వహించొద్దని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను అదేశించారు. బుధవారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో పన్నుల విభాగం అధికారులతో ఆమె పన్నుల వసూళ్ల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఆర్ఐల వారీగా పన్నుల వసూళ్ల పురోగతిని పరిశీలించిన ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. 10 రోజుల్లో 95 శాతం పన్నుల వసూలు చేయాలని అధికారులను అదేశించారు. ఆదనపు కమిషనర్ అనీసుర్ రషీద్, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, కృష్ణారెడ్డి, ఆర్‌వో, ఆర్ఐలు పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న దాస్యం వినయ్‌భాస్కర్

పిచ్చుకలను సంరక్షించాలి

బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్

హనుమకొండ, మార్చి 20 : పిచ్చుకలను సంరక్షించాలని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని ఆయన హనుమకొండలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరిస్తున్న పక్షుల జాబితాలోని పిచ్చుకలను సంరక్షించాలన్న లక్ష్యంతో ఏటా మార్చి 20న పిచ్చుకల సంరక్షణ దినంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారని, అదే స్ఫూర్తితో వరంగల్ వైల్డ్ లైఫ్ సొసైటీ ఆధ్వర్యంలో పలు రకాల వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థ నిర్వాహకులు శ్యామ్ సుందర్, నాగేశ్వర్‌రావును దాస్యం అభినందించారు. పిచ్చుకల రక్షణ కోసం 'గిఫ్ట్ ఏ నెస్ట్' అనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తునట్లు దాస్యం ప్రకటించారు. కార్పొరేటర్ సోదా కిరణ్, ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ బాధ్యులు శ్యామ్ సుందర్‌శర్మ, నాగేశ్వర్‌రావు, పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు.

నన్నపునేనికి పుష్పగుచ్ఛం అందిస్తున్న మహిళలు

బీఆర్ఎస్ గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలి

కరీమాబాద్, మార్చి 20 : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేయాలని వరంగల్ తూర్పు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పిలుపునిచ్చారు. వరంగల్ 32వ డివిజన్‌లో కార్పొరేటర్ పల్లం పద్మ ఆధ్వర్యంలో బుధవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నన్నపునేని మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం తూర్పు నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ అందించాలని కోరారు. పార్టీని నమ్ముకున్న వారిని వదిలే ప్రసక్తే లేదని ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేసే వరకూ ప్రజలతో కలిసి నిలదీస్తామని హెచ్చరించారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్ పల్లం రవి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు పొగాకు సందీప్, పరదేశి రాజేశ్, మోడెం ప్రవీణ్, బత్తుల కుమార్, ఆడెపు భిక్షపతి పాల్గొన్నారు.

మార్కెట్‌లో పలు టెండర్లు రద్దు

కాశీబుగ్గ మార్చి 20 : వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలో ఇటీవల నోటిఫికేషన్ ఇచ్చిన పలు టెండర్లను రద్దు చేస్తున్నట్లు మార్కెట్ కమిటీ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మార్కెట్ పరిధిలోని పాన్‌షాపులు, హోటళ్లు, పారిశుధ్య పనులు, టాయిలెట్స్ నిర్వహణ, ప్రింటింగ్ అండ్ స్టేషనరీల టెండర్లను వాయిదా వేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ నిబంధనల ప్రకారం అలాగే టెండర్లు తక్కువ వచ్చినందుకు వాయిదా వేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత టెంటర్ల ప్రక్రియ వివరాలను తెలియజేస్తామన్నారు.

గీత కార్మికుడి మృతి

నగేశ్ (ఫైల్)

చెన్నారావుపేట, మార్చి 20: ప్రమాదవశాత్తు గీత కార్మికుడు తాటిచెట్టు పైనుంచి పడి మృతి చెందిన ఘటన బోజెర్వులో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన దీనకొండ నాగేశ్వరరావు అలియాస్ నగేశ్(44) మంగళవారం తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా మోకుజారి కిందపడ్డాడు. స్థానికులు దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. గీత కార్మికుడి కుటుంబానికి ప్రభుత్వం తరపున రూ. 25 లక్షల ఎక